జిల్లా సమస్యలు పరిష్కరించండి : మంత్రి లోకేష్‌కు నాగార్జున వినతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రంలోనే విజయనగరం జిల్లా అన్నిరంగాల్లో ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురైందని జిల్లాలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా దృష్టి సారించాలని తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను కోరారు. బుధవారం ఆయన విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో అలాగే చీపురుపల్లి నియోజకవర్గం లో అధిక శాతం పరిశ్రమలు మూతపడి ఉన్నాయని తద్వారా కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అయినా వివరించారు... చీపురుపల్లి నియోజకవర్గం తో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న పరిశ్రమలను తెరిపించి ఉపాధి అవకాశాలు పెంపొందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అంతేకాక జిల్లాలో నెలకొన్న వివిధ రంగాలలో గల సమస్యలు పరిష్కారమునకు ప్రత్యేక దృష్టి సారించాలని కిమిడి లోకేష్ ను కోరారు.

గుంతలు లేని రహదారులుగా 296 కిలోమీటర్లు పూర్తి

రెండో విడత పనులను త్వరగా పూర్తి చేయాలి
కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయ నగరం: పల్లె పండుగలో భాగంగా గుంతలు లేని రహదారులే లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన రోడ్ల మరమ్మతు పనులు 296 కిలోమీటర్ల మేర పూర్తి అయ్యాయని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. రోడ్ల మరమ్మతు పనులపై రహదారులు భవనాల శాఖ అధికారులతో కలెక్టర్ అంబేద్కర్ తమ ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 884 కిలోమీటర్ల మేర రహదారుల మరమ్మతులకు 176 పనులను ప్రతిపాదించడం జరిగిందని చెప్పారు. వీటిలో మొదటి విడత 296 కిలోమీటర్ల మేర సుమారు రూ.10.54 కోట్ల ఖర్చుతో చేపట్టిన 68 పనులు గురువారం నాటికి పూర్తి అవు తాయిని చెప్పారు. ఇవన్నీ అనుకున్న లక్ష్యం మేరకు సంక్రాంతి పండుగ నాటికి సిద్ధమ య్యాయని తెలిపారు. రెండో విడత క్రింద రూ.13 కోట్లతో 588 కిలో మీటర్ల మరమ్మతు కోసం 108 పనులు ప్రారంభించగా, ఇప్ప టివరకు సుమారు 106 కిలోమీటర్ల మేర పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-రాజాం: స్థానిక మల్లికార్జున కోలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడి ఎస్ సూపర్వైజర్ నూకాలమ్మ బుధవారం తనిఖీ చేసారు. కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఇస్తున్న పౌష్టికా హారం, పిల్లలు బరువు, వారి ఎదుగుదల, రికార్డులు పరిశీలించారు. కార్యకర్త ఎం. శ్రీదేవి, రవణమ్మ, గర్భిణీలు పాల్గొన్నారు.

భీమసింగి వంతెనపై గుంతలు పూడ్చరా..!

విశాలాంధ్ర - జామి: మండలం లోని భీమసింగి వంతెన పర్యవేక్షణ ను ఆర్అండ్‌బి అధికారులు పూర్తిగా వదిలేసారు. వంతెనపై ఎక్కడ చూసినా మట్టిదిబ్బలు పేరుకు పోయాయి. రహదారి పక్కన చెట్లు నాటుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతోపాటు వంతెన రహదారిలో పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇవి ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయి. ఇంత దారుణంగా ఉన్న రహదారిపై నిత్యం జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రయాణం చేస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైనా వంతెనను బాగు చేయాలని, గుంతలు కప్పాలని, మట్టి దిబ్బలు తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బ్యాడ్మింటన్ పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్: విజయనగరం డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్ కోచ్ గుంట్రోతు శ్రీనివాసరావు, ఆర్‌జిఆర్ నిఖిల్ రచించిన బ్యాడ్మిం టన్ స్ట్రోక్ ఏ నాలిసిస్ & లేర్నింగ్ అనే దానిపై రచించిన ఈ పుస్తకాన్ని విజయ నగరం పెద్దలు డిఎస్‌డిఓ ఎస్‌వెంకటేశ్వరరావు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, సహా అధ్యక్షులు డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, ఎంకెబి శ్రీను వై.కుసుమ బచ్చన్ కార్యదర్శి నున్న సురేష్, ఆర్గనైజ్ సెక్రెటరీ సిహెచ్ కుటుంబరావు, జాయింట్ సెక్రెటరీ ఎస్‌మల్లికార్జున రావు, విజయనగరం సిటీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఒక కోచ్ గా అనేకమంది క్రీడాకారులను రాష్ట్ర జాతి స్థాయికి తయారు చేస్తూ బ్యాడ్మింటన్ పై ఇటువంటి పుస్తకం రచించడం అనేది చాలా అరుదు దీని రచించిన జి శ్రీనివాసరావు, నిఖిల్ను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షులు కేవి నాయుడు మాట్లాడుతూ జిల్లాకు ఎంతోమంది బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారు చేస్తున్న శ్రీనివాసరావు నిఖిల్ను భావి తరాల జూనియర్ కోచ్‌లకు ఈ విధంగా కోచింగ్ మెలుకువలు పై తరఫీదు ఇవ్వాలనే దృక్పథంతో రాసిన ఈ పుస్తకం ఎంతోమంది కి ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొదటిగా రోహిత, విష్ణులు నృత్యం, లాస్యశ్రీ బ్యాడ్మింటన్ డాన్సర్ అతిథులను ఎంతగానో ఆకట్టుకుంది.

10న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లో జాబ్‌మేళా

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రశాంత్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు గవర్నమెంటు ఐ.టి.ఐ కాలేజీ, బొబ్బిలి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, ఏదయినా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 35 సవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఈనెల 10 అనగా శుక్రవారం ఉదయం 9 గం. నుంచి గవర్నమెంటు ఐ . టి.ఐ కాలేజి, ఐ. టి కాలనీ,బొబ్బిలి నందు జాబు మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబు మేళాకు పటేల్ రైలు, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్, స్విగ్గి వేర్ హౌస్ మొదలగు బహుళ జాతి కంపెనీలు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవటం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతియువకులు తమ వివరములను హెచ్ టి టి పి ఎస్ :// నైపుణ్యం . ఏపీ. గోవి.ఇన్ వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా రెస్యూమే,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబు మేళాలు జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ గారు కోరడమైనది. మరిన్ని వివరములకు నెంబర్ 8790118349 లేదా టోల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్ తెలిపారు.

డాక్టర్ రాజేష్ పరామర్శ

విశాలాంధ్ర-రాజాం: రాజాం మున్సి పాలిటీ 19వ వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయ కులు సలాది. తులసి దాస్ మాష్టర్ అన్నయ్య అబ్బాయి సలాది.రాంప్రసాద్ ఆకస్మిక మృతి చెందారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓవర్చిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ డా. తలే.రాజేష్, అదేవిధంగా ఇటీవలే ఆక్సిడెంట్ లో మృతి చెందిన కొండంపేటకి చెందిన గుడివాడ.ఉత్తర కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ డా. తలే.రాజేష్ టౌన్ కన్వీనర్ పాలవలస.శ్రీనివాస రావు , సలాది.తులసీ మాస్టరు, వెంపలి.లక్ష్మణ రావు, సలాది.సతీష్, ముద్దాన.సత్యా రావు, మంతపూడి. వెంకట్, డా. బి.నరేంద్ర. సలాది.మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు..

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురు పల్లి మండల కేంద్రం నుండి లావేరు ప్రధాన రహదారిలో నిత్యం జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడు తున్నామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు వివరించారు. ఈ మేరకు బుధవారం చర్యలలో భాగంగా చీపురుపల్లి మండలం రావివలస సెంటర్ నుండి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి మలుపుల వద్ద ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించే విధంగా తుప్పలను తొలగిస్తున్నా మన్నారు. ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొక్లైన్ అన్న ఏర్పాటు చేసి వి చర్యలు చేపట్టమన్నారు. రానున్న సంక్రాంతి వేడుకల దృశ్య ఈ రహదారిలో ఎక్కువగా రాకపోకలు సాగే అవకాశం ఉన్నందున ప్రమాద కరమైన మలుపుల వద్ద తుప్పలం తొలగిస్తామని ఈ సందర్భంగా ఎస్సై వివరించారు. వాహన సాధకులు కూడా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని ఈ సందర్భంగా సూచించారు. మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మితిమీరిన వేగాలతో ఏ ఒక్కరూ వాహనాలు నడపకూడదన్నారు. వాహనాలు నడిపే వ్యక్తి వద్ద సరైన రికార్డులు ఉండాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నిర్మాణంలో ఉన్న భవనాల సందర్శించిన సీతం సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజి నీరింగ్ కళాశాలకు చెందిన సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యం లో విద్యార్థులకు శిక్షణలో భాగంగా విజయనగరం ఆర్టీఓ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి సంబంధించిన ప్రీ-స్ట్రెస్‌డ్ బీమ్స్, స్లాబ్ నిర్మాణ ప్రక్రియను సందర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు ప్రీ-స్ట్రెస్‌డ్ స్లాబ్ నిర్మాణ తీరుపై వివరమైన అవగాహన కల్పించడం జరిగింది. భవన నిర్మాణంలో ప్రీ-స్ట్రెస్సింగ్ సాంకేతికత ఉపయోగం, నిర్మాణ ప్రమాణాలు, భవిష్యత్ నిర్మాణ అవసరాలకు సంబంధించిన ప్రక్రియలను సైటులో ఉన్న ఇంజినీర్ ఎ. భాస్కర్ వివరించారు. విద్యార్థులు సైతం సైట్‌లో సాంకేతిక నిపుణులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇలాంటి సైట్ విజిట్లు విద్యార్థుల శిక్షణకు మేలవుతాయని, వారిని నైపుణ్యాలున్న ఇంజినీర్లుగా తీర్చిదిద్దడమే మా కళాశాల లక్ష్యమని వెల్లడించారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు, అధ్యక్షులు డా. జి. రవికిషోర్, అధ్యాపకులు ఎమ్.భార్గవి, కె.గాయత్రి, బి హెచ్ ఎస్. ప్రశాంత్, జి. గౌతం, పి.శరత్ పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన సంస్థ విశాలాంధ్ర బుక్‌హౌస్

ఒకటో పట్టణ సిఐ ఎస్ శ్రీనివాస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన సంస్థ విశాలాంధ్ర అని ఒకటో పట్టణ సిఐ ఎస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో విశాలాంధ్ర సంచార గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాలాంధ్ర బుక్ హౌస్ కు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. పుస్తక పఠనం తనకు అలవాటని, పుస్తక పఠనం ద్వారా ప్రపంచాన్ని తెలుసుకోవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా నేటి యువత పుస్తకాలకి దూరమై సోషల్ మీడియా కి దగ్గరయ్యారన్నారు. యువత పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకోవాలని, సోషల్ మీడియాలో విజ్ఞానం కంటే యువతని జ్ఞానం వైపు, అశ్లీలం వైపు నడిపిస్తుందన్నారు. యువతరం పుస్తకాలు చద వడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సంచార గ్రంథాల యాన్ని జిల్లా వ్యాప్తంగా నడపడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి విశాలాంధ్ర పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలనే మండలాల్లో సైతం ఈ సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు ఈ సంచార గ్రంథాలయాల పుస్తకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు కార్యక్రమంలో విశాలాంధ్ర విజయనగరం స్టాఫ్ రిపోర్టర్ ఎన్ సన్యాసిరావు, విజయనగరం టౌన్ ఇన్చార్జి మరుపల్లి ప్రతాప్ కుమార్, సర్కులేషన్ ఇన్చార్జి గిరిధర్ సింగ్, విశాలాంధ్ర బుక్‌హౌస్ ఉద్యోగి వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభకు బస్సు యాత్ర ప్రారంభించిన జెడి వీటి రామారావు

విశాలాంధ్ర-తెర్లాం: బుధవారం విశాఖ పట్నంలో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు తెర్లాం మండలం నుండి నాలుగు బస్సులు వెళ్ళేందుకు వాటికి మండల ప్రత్యేక అధికారి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వీటి రామారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈయనతో ఎంపీడీవో ఆర్. రాంబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్. వెంకట నాయుడు, మాజీ ఎంపీపీ ఎన్ వెంకటేశ్వరరావు, వెలుగు ఏపిఎం టి రాము పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సభకు తరలి వెళ్లిన మహిళా గ్రూప్ సభ్యులు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బుధవారం విశాఖపట్నం పర్యటన సందర్భంగా మండలం నుంచి మహిళా గ్రూపు సభ్యులు 1242 మంది సభ్యులు బయల ుదేరి వెళ్లినట్లు వెలుగు ఏ.పి.ఎం.జి. శ్రీనివాసరావు తెలిపారు. వీరికి భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సి.సి.లు., వి.ఓ.ఎ.లు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా రంగనాద కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : ఈనెల 10వ తేదీన అనగా శుక్రవారం దత్తి గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ త్రిదండి శ్రీమన్నా రాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శ్రీ హస్తములతో ప్రతిష్టించబడిన దేవాలయంలో పూజారి శ్రీమత్ కాందాడ హరికృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు పెంకు తిరుపతినాయుడు, లక్ష్మి దంపతులు బుధవారం ఒక ప్రకటన లో తెలియజేశారు.కావున చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పూజలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే కోండ్రు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ జన్మదినోత్సవ వేడుకలు రాజాం నియోజకవర్గం లో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజాం తెదేపా కార్యాలయంలో నియోజకవర్గం తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ ను కట్ చేసి ఎమ్మెల్యే జన్మదినం వేడుకను ఘనంగా నిర్వహించారు.రాజాం గాయత్రీ కాలనీలో కూటమి నేతలు కేక్ ను కట్ చేశారు.రాజాం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు.రొట్టెలను పంపిణీచేసారు.కొండంపేటలో గల అనాథ వృద్ధాశ్రమంలో రోగులకు ఆహార పొట్లాలను అందజేశారు.అలాగే నియోజకవర్గంలో కూటమి నేతలు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో నియోజక వర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తరలి వెళ్ళారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్‌సి మృతి

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొండ తామరపల్లి జంక్షన్ వద్ద మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్పీ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్వి రమణ అక్కడే మృతి చెందారు. మరో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనాలపై వేరువేరుగా వస్తున్న వీరిద్దరూ కొండ తామరపల్లి జంక్షన్ లో బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న విజయనగరం సిఐ లక్ష్మణరావు, గంట్యాడ ఎస్ఐ సాయి కృష్ణ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేకాట, కోడిపందాలపై ఉక్కు పాదం : సీఐ రామకృష్ణ

విశాలాంధ్ర-పూసపాటి రేగ: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఎక్కడైనా పేకాటలు గాని కోడిపందాలు గానీ ఆడిన ఎడల వదిలేది లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు. మండల పోలీస్ స్టేషన్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకు మండలంలో చాలావరకు పేకాట ఆడే వారిని, కోడిపందాలు నిర్వహించే వారిని, పందాల కోసం కోళ్లు పెంచుతున్న వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సంక్రాంతి సంబంధించి ఎటువంటి నిబంధనలు సడలింపు ఉండదని. ఎవరైనా పేకాట, కోడిపందాలు ఆడిన ఒక స్పెషల్ టీం మండలంలో తిరుగుతూ పట్టుకోవడం జరుగుతుందని పట్టుకున్న వాళ్ళలో ఎంతటి పెద్ద వాళ్ళు ఉన్నా ఎవరైనప్పటికి క్షమించేది లేదని కచ్చితంగా కేసులు పెట్టి కోర్టులో శిక్ష గా అపరాధ రుసుంతో పనిష్మెంట్ ఉం టుందని చెప్పారు. ఇంతకుముందు కేసులు ఉన్న వారిపై బైండోవర్ చేస్తామని ఇంతక ముందు పందాలు నిర్వహించిన వారిపై బైండోవర్ చేయడంతో పాటు వారిపై నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి సిరి సహస్ర (సిరమ్మ) ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మెరక ముడిదాం మండలం, ఎం గదబవలస గ్రామం (ఎం.రావివలస) గ్రామ నివాసిని తుమరాడ దీపిక తాను వైజాగ్ మల్కాపురంలో గల సెంటు ఆనమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో సీటు వచ్చింది. అందులో చదువుకోవడానికి ఫీజు నిమిత్తం బుధవారం చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)ను ఆర్థిక సహాయం కోరగా వెంటనే ఆమె స్పందించి ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితం వస్తుందన్నారు. ఆడపిల్ల ఇంటికి వెలుగని అందువలన ఆ దిశగా ఆలోచించి చదువుకోవాలన్నారు. మెరిట్ విద్యార్థులకు సహాయం చేసేందుకు తమ సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రతిభను ప్రోత్సహించడమే తమ సంస్థ ధ్యేయమని చెప్పారు.

రొంగళి పోతన్నను సత్కరించిన గ్రంథాలయ సంఘం



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగళి పోతన్న స్వీయ చరిత్ర నేను -నా జీవితం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం స్థానిక పెన్షనర్స్ అసోసి యేషన్ భవనంలో ఘనంగా జరిగింది. అనంతరం జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె.దయానంద్, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ లు పోతన్నను దుస్సాలువాతో సత్కరించి పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన పోతన్న నిజాయితీ, నిబద్ధత, కృషి, పట్టుదలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ స్థాయికి చేరడం గొప్ప విషయమని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని అన్నారు. ఆయన హయాంలోనే 5 కోట్ల రూపాయలు సెస్ వసూలు చేయడమే కాకుండా వాటితో నూతన భవనాలను స్థాపించారని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంఘం నాయకులు జమ్ము బంగారం, కొల్లి సత్యం పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

సిడిపిఓ నాగమణి

విశాలాంధ్ర -గజపతినగరం: బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తలు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని బుధవారం గజపతినగరం ఎన్జీవో హెూం లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ నాగమణి అన్నారు. అలాగే కిషోర్ వికాస్ కార్యక్రమం నిర్వహించారు గ్రామాల్లో బాలికలు పోషకాహారం తీసు కునేలా అవగాహన కల్పించాలని అన్నారు బాలికల సర్వతోముఖా భివృద్ధికి కృషి చేయాలని కోరారు కిషోర్ బాలికలు కాకుండా బాలురు కూడా యాడ్ చేయడం జరిగిందని బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అన్నారు భద్రత కోసం గలాన్ని వినిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి సూపర్వైజర్లు ధనలక్ష్మి శకుంతల వివిధ గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది సెక్రటరీలు వీఆర్వోలు మహిళా పోలీసులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నక్కలపేటలో ప్రతి ఇంటికి తాగునీరు



విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పాల వలస మధుర గ్రామమైన నక్కలపేటలో రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇంటింటి కొళాయిలు ద్వారా ఇవ్వడం జరుగు తుందని. బుధవారం ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ ప్రతినిధి, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు,ఉప సర్పంచ్ వల్లూరు రాము.ఈ కార్యక్రమంలో 10వ వార్డు మెంబర్ పల్ల సన్యాసమ్మ,మాజీ సర్పంచ్ పొట్నూరు అచ్చం నాయుడు, పెద్దలు రౌతు రామనాయుడు, పెద్దమజ్జి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాతి క్వారీ అనుమతులకు అంగీకారమే..

స్థానికులకు ఉపాధి కల్పిస్తూ -సాధారణ బ్లాస్టింగ్లు చేపట్టాలి
ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు వెల్లడి

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వ ఆదాయంతో పాటు ప్రజలకు ఉపాధి కలిగే రాతి క్వారీల తవ్వకానికి అంగీ కారమేనని కొందరైతే, అనుమతులు ఇస్తే నష్టం వాటిల్లుతుందని మరి కొందరు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో వీలుపర్తి గ్రామస్తులు వెల్లడించారు. మండలంలోని వీలుపర్తి పంచాయతీలోని సర్వేనెంబర్ 6లో గల రాతిమెట్టపై మెసర్స్ శ్రీ గణేష్ సాయి గణేష్ గ్రానైట్ అండ్ మినరల్స్ యాజమాన్యం 11 హెక్టార్లలో రోడ్డు మెటల్ సంవత్సరానికి 1లక్ష 87వేల క్యూబిక్ మీటర్ల తవ్వకానికి పర్యావరణ ఈ.ఈ సరిత అధ్యక్షతన డీఆర్వో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో రాతి క్వారీ అనుమతులకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు రాతి క్వారీలలో గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తూ రిగ్ బ్లాస్టింగ్లు చేయకుండా సాధారణ బ్లాస్టింగ్ లు చేపట్టి క్వారీ తవ్వకాలు నిర్వహించాలని కొందరు చెబితే, రాతి క్వారీలలో గతంలో రిగ్ బ్లాస్టింగ్లు చేపట్టడం వలన గ్రామాల్లో ఇల్లులు బీటలు వారి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయంటూ మరి కొందరితో పాటు బోరవలస గ్రామానికి చెందిన పోతుబంది అప్పారావు మాట్లాడుతూ మా గ్రామం రాతి క్వారీకి అతి సమీపంలో ఉన్నందున మాకు ఇబ్బంది కలుగుతుంది అంటూ గిరిజనులు ప్రజా వేదికలో బహిరంగ తెలిపారు.అలాగే గ్రామానికి చెందిన శానాపతి రామనాయుడు,గొర్లె రమణ, మాట్లాడుతూ రాతి క్వారీలలో రిగ్ బ్లాస్టింగ్ చేయడం వలన గ్రామాల్లో ఇల్లులు పగులు తున్నాయని, బ్లాస్టింగ్ అనంతరం వచ్చిన క్వారీ పొల్యూషన్ పంట పొలాల్లో దుమ్ము దూళి పడి పంటలు నాశనం అవుతున్నాయని అన్నారు.అలాగే గ్రామ మధ్యలో రోడ్డు ఉండడం వలన రాతి క్వారీల నుండి రవాణా చేసే లారీలు అధిక బరువుతో వచ్చి రోడ్డుపై పిక్క రాలడంతో మోటార్ బైక్లుపై వెళ్లే వాళ్ళు ప్రమాదాలకు గురవుతున్నారని, అధిక లోడ్లతో వెళ్లే లారీలపై చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. వీటిపై రాతి క్రషర్ యజమాని సరైన సమాధానం అందించాలని ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు తెలపమనగా రాతి క్వారీలలో రిగ్ బ్లాస్టింగ్ లు చేపట్టమని పర్యావరణకు ముప్పు వాటిల్లకుండా క్వారీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు కే. సన్యాసినాయుడు, వీఆర్వో శ్రీనివాస్, రంగారావు, సచివాలయం సర్వేయర్ గంగాధర్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వీలు గ్రామానికి చెందిన పాల సంఘం అధ్యక్షులు, గోకేడ నాగభూషణం మాట్లాడుతూ రాతి క్వారీ తవ్వకంతో గ్రామానికి ముప్పు ఉందని 2017 డిసెంబర్ లో రాతి క్వారీ తవ్వకానికి రిగ్ బ్లాస్టింగులు చేయడం వలన గ్రామంలో గోడలు బద్దలు అవ్వడంతో పాటు కాలుష్యం వలన పంటలు నష్టం వాటిల్లిందని, అలాగే అప్పట్లో గొడవలు జరగడంతో రాతి క్వారీపై గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే అప్పటి క్రషర్ యాజమాన్యం గొడవలు పడడంతో కోర్టులను ఆశ్రయించారని ఈ రాతి క్వారీ విషయమై కోర్టులో కేసు కూడా నడుస్తుందని అప్పటినుంచి ఇప్పటివరకు రాతి క్వారీ నడవలేదని అన్నారు.ఈ ప్రజా వేదికలో క్వారీ యజమాని తరపు ప్రతినిధి చుట్టుపక్కల గ్రామాల్లో కాలుష్యం నీరు, అటవీ శాఖ అధికారులతో ఎటువంటి జంతువులకు ఇబ్బంది లేదని పర్యావరణ నమూనాలు సేకరణ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని, చేస్తే ఎప్పుడు చేశారని గ్రామస్తులు తెలియకుండా ఎలా చేస్తారని అధికారులపై మండిపడ్డారు.ఈ ప్రజా వేదికకు మైనింగ్ అధికారులు హాజరు కాకపోవడం ఏంటని మైనింగ్ శాఖ అధికారులు ఎందుకు హాజరు కాలేదు చెప్పాలని వేదికపై ఉన్న అధికారులను నిలదీశారు.

గోకాడ నాగభూషణం
పాలసంఘ అధ్యక్షుడు

డెంకాడ పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-డెంకాడ: బుధవారం డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యశాఖధికారి జీవన్ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఆసుపత్రి రికార్డు లను పరిశీలించారు.సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. వేక్షను (టీకాలు)నిల్వ ఉంచే విధానం పరిశీలించి ఫార్మాషిస్ట్ కు కొన్ని సూచనలు చేశారు. డెంకాడ పరిధిలో అమలుచేస్తున్న ఆరోగ్య కార్యక్రమం లు గురించి సిబ్బందితో చర్చించారు. గ్రామాల్లో అంటువ్యాధులు సోకాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యశాఖధికారి వైద్యాధికారి శివరామకృష్ణ ను ఆదేచించారు..అనంతరం జిల్లా వైద్య శాఖధికారి జీవన్ రాణి డెంకాడ గ్రామంలోని వ్యాక్షను పిల్లలకు వేస్తున్న తీరును పరిశీలించారు. ఏఎన్ఎం. కు కొన్ని సూచనలు చేశారు. పి.ఎచ్‌సి పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ఈమె తో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ అనికుమార్. హెల్త్ పర్యవేక్షకుడు. సూరి అప్పారావు, సి.ఎచ్.ఓ. యాసయ్య. ఫార్మా షిస్ట్ అప్పలనాయుడు. స్టాఫ్ నర్స్ మీనాకుమారి. ఎల్‌టి. గోవింద్ సీనియర్ అసిస్టెంట్ దుర్గారావు. పిఎచ్ఎన్ వరలక్ష్మి ఉన్నారు.

కిషోర్ వికాస్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-డెంకాడ: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిషోర్ వికాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులు ఏఎన్ఎం అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న కౌమార బాల బాలికలు జీవితంలో సరైన ఎంపికలు నిర్ణయాలు చేసుకునేలా వారిని తయారుచేయడం బాల్యవివాహాలు డ్రాప్ అవుట్లు అక్రమ రవాణా వంటి విషయాలపై గ్రామాల్లో ఉండే ప్రజలకు అవగాహన కల్పించాలని కౌమార దశ అంటే 11 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య ఉన్న బాల బాలికలకు మన భారతదేశంలో 20% జనాభా జన కౌమార దశలో ఉన్నారని ఈ విషయంపై అవగాహన కల్పించి ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏసి డిపిఓ ఎం సత్యవతి ఎంఈఓ హెల్త్ సూపర్వైజర్ ఏ సత్యవతి పి శైలజ రాణి ఎన్జీవో శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కన్వీనర్ పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయం లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో రోడ్లపై ఏర్పడిన గోతులను పూడ్చేందుకు రూ.50లక్షలు కేటాయించి క్రషర్ బుగ్గి వేసి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను ప్రజలకు ఉపయోగ పడేలా ఖర్చు చేయకుండా అవినీతికి పాల్పడడం అన్యాయమన్నారు. గోతులను పూడ్చడానికి రూ.50లక్షలు ఖర్చు చేసి పూర్తిగా గోతులను పూడ్చలేదని విమర్శించారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై గోడ పెయింటింగ్స్ కు రూ.18లక్షలు, రోడ్డుపై ఉన్న డివైడర్ పై రంగులు వేసేందుకు రూ.10లక్షలు కేటాయించి నాసిరకం పనులు చేసి అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. సొంత వాహనాలకు డీజిల్ కొట్టించి మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం ఇవ్వాలని కోరితే నిధులు లేవని చెపుతున్న అధికారులు నాసిరకం పనులకు జనరల్ ఫండ్ నుంచి బిల్లులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఆర్డీ స్పందించి మున్సిపల్ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ నిధులను ప్రజలకు ఉపయోగ పడేలా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆయనతో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం, సురేష్, పరశురామ్ ఉన్నారు.

అక్రమ కలప రవాణా పై చర్యలేవి?

ఫైల్‌ఫొటో (రోడ్డుప్రమాదం)

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కర్రల వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా రాజాం మండలానికి రోజూ రాత్రిపూట వేల టన్నులు కలపను తరలించుకుపోతున్నారు. సాయంత్రం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు ట్రాక్టర్లతో కలప ను రవాణా చేస్తున్నారు. అలాగే తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు అక్రమ కలప రవాణా కొనసాగుతుందని పలువురు చెబుతున్నారు. దీనిపై ఫారెస్ట్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకుండా నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఈ కలపను రాత్రి వేళల్లో రవాణా చేసినప్పుడు ద్విచక్ర వాహనాలతో వెళ్లే వారికి ట్రాక్టర్లపై ఉన్న కలప కనబడక వాటిని గుద్ది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నా వాటిపై పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఎటువంటి చర్యలు ఏ అధికార యంత్రాంగం తీసుకోవడం లేదు. ఇటీవల కాగాం గ్రామానికి చెందిన ఒక మహిళ కి తీవ్రమైన గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ గ్రామస్తులు చెబుతున్న వివరాల మేరకు అలాగే రాజా మండలానికి చెందిన కొండం పేట గ్రామస్తులు ఉత్తర కుమార్ అనే ఆ గ్రామ పెద్ద పెద్దాయన ఆదివారం రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంతో వెళుతుండగా ఆ కర్ర లోడ్ బండి ఆపి ఉండడంతో చీకట్లో కనిపించక ఆవాహనాన్ని ఢీకొని తలకి తీవ్ర గాయాలు పాలై అక్కడకక్కడే అకాల మరణం చెందారని పలువురు పలువురు ప్రయాణికులు విలేకరులతో వాపోతున్నారు అయితే దొడ్డి దారిన అక్రమ రవాణా జరిపించిన అక్రమ కలప రవాణా పై చర్యలు ఎందుకు ఫారెస్ట్ అధికారులు తీసుకోవడం లేదు తెలియని పరిస్థితిని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు రాత్రిపూటల్లో ఇష్టారాజ్యంగా పరిమిషన్ లేని కలపను అక్రమంగా తరలించిపోతుంటే ఆ ఖమ్మంలో ప్రజలు పేనాలు ఎంతోమందివి గాలిలో కలిసిపోతుంటే ఎందుకు అటువంటి వ్యాపారస్తులపై జిల్లాస్థాయి ఫారెస్ట్ ఆఫీసర్లు అయిన దృష్టి పెట్టడం లేదని ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ అక్రమ రవాణా వాహనాలు వాహనాల నుంచి ప్రజలు ప్రాణాలు కాపాడాలని పలు గ్రామాల నుంచి ప్రజలు కోరుతున్నారు

జై బాపూజీ, జై భీమ్, సంవిదాన్, కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : మరిపి విద్యాసాగర్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఆంధ్రప్రదేశ్‌లో 'జై బాపూజీ, జైభీమ్, జై సంవిధాన్' అనుబంధ కార్యక్రమాల నిమిత్తం తేది 09-01-2025, మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం జిల్లా నెలిమర్లలో బీజేపీకి చెందిన అమిత్ షా. పార్లమెంటులో పూజ్యులు, యుగపురుషులు, రాజ్యాంగ శిల్పి ఐన అంబేద్కర్ పై చేసిన సిగ్గుమాలిన వ్యాఖ్యలపై యావత్ భారత దేశం రగిలి పోతున్న తరుణంలో, ప్రాంతాలకతీతంగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్న క్షణంలో, కాంగ్రెస్ ప్రజాపక్షాన నిలుస్తూ ఎట్టిపరిస్థితుల్లో అమిత్ షా క్షమాపణలు చెప్పలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అమిత్ షా యొక్క రాజీనామా పత్రంను అంబేద్కర్ పాదాల వద్ద సమర్పించి బీజేపీని ప్రజాకోర్టులో నిలదీసే ప్రయత్నంలో ఏఐసిసి ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం తే 09-01-2025 ది న మధ్యాహనం 3-00 గంటలకు విజయనగరం జిల్లా నెలిమర్లలో ఏఐసిసి సెక్రటరి, ఏపిసిసి ఇంచార్జ్, పార్లమెంట్ సభ్యులు టాగూర్ సిడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు, ఏపిసిసి స్పోక్ పెర్సన్ మాజి శాసన సభ్యులు మస్తాన్ వలి, డిసీసీ మరిపి విద్యాసాగర్, జిల్లా నీయోజక వర్గల కో-ఆర్డినేటర్ల ఆద్వార్యంలో జరుగును. కార్యక్రమంకి కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అనుబంధ సంగాలు, బాపూజీ, భీమ్ అబీమానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నారు.

గొర్లి శ్రీరాముల నాయుడికి నివాళులు

విశాలాంధ్ర-రాజాం: స్వర్గీయ గొర్లి శ్రీరాములు నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో పాలవలస శ్రీనివాసరావు, డాక్టర్ కరణం హరిబాబు ఆర్వీజే నాయుడు, పోట్నూరు సోమశేఖర్, మీసాల వెంకటేష్, రౌతు గణపతిరావు నాయుడు, శాసపు వేణుగోపాల నాయుడు, ఈసర్ల మురళీ కృష్ణ, బేవర శ్రీనివాసరావు, డోల వాసుదేవరావు, అప్పల నాయుడు,శాసపు సత్యనారాయణ, శాసపు శ్రీను, శంకర్, వల్లూరు సన్యాసినాయుడు, నత్తు సత్యనారాయణ పాల్గొన్నారు.

హైదరాబాద్ కు ఆర్టీసి బస్సు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మీదుగా పాలకొండ నుంచి హైదరాబాద్ కు ఆర్టీసి బస్సు సర్వీసు ప్రారంభమైంది. ప్రతీ రోజూ రెండు బస్సులు నడుస్తాయని పాలకొండ డిఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఒక సర్వీసు. మధ్యాహ్నం 2 గంటలకు మరొక సర్వీసు ఉంటుంది. అలాగే, హైదరాబాద్ లో ప్రతీ రోజూ, రాత్రి 7 గంటలకు ఒక బస్సు, రాత్రి 8.30 గంటలకు మరొక బస్సు ఉంటుందన్నారు. రాజాం నుంచి హైదరాబాద్ కు టికెట్ ఖరీదు రూ.1360. రాజాం ప్రాంత వాసులు ఎక్కువ మందికి హైదారాబాద్ తో అనుబంధం ఉన్నందున, వారి సౌకర్యార్థం ఈ సర్వీసులు నడుపుతున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు ముందస్తు హెచ్చరికలు

సీఐ అశోక్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: రాజాం పరిసర ప్రాంత ప్రజలందరికీ రాజాం పోలీసు వారి విజ్ఞప్తి రానున్న పండుగ సందర్భంగా ఎవరైనా దూర ప్రాంతాలకు కుటుంబ సామేతముగా వెళ్ళినప్పుడు అత్య వసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా ఇంటిని మీ బంధువులకు అప్పగించి వెళ్ళవలెను. మరియు పోలీసు వారికి సమాచారం తెలియజేయవలెను, మీ విలువైన వస్తువులను, ఆభరణ ములను జాగ్రత్తపరచుకొనవలెను, మీమీ ప్రయాణ సమయంలో మీ యొక్క విలువైన ఆభరణాలను, వస్తువులను, బ్యాగ్‌లను జాగ్రత్తగాచూసుకొనవలెను. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తుల కదలికలు మీ పరిసర ప్రాంతంలో గుర్తించిన ఎడల తక్షణం పోలీసు వారికి తెలియ జేయగలరని. రాజాం పోలీస్‌స్టేషన్ సిఐ కె.అశోక్ కుమార్ తెలిపారు.

ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం కావాలి

కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు చాటిచెప్పేలా కృషిచేయాల్సిన బాధ్యత తెలుగు ప్రజలపై ఉన్నదని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్, కారుణ్య ఫౌండేషన్ అధినేత జెసి రాజు పిలుపునిచ్చారు. నేడు, రేపు (జనవరి 8,9 వ తేదీలలో) రాజమండ్రి లో నిర్వహించనున్న లిప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభ వేడుకల నేపథ్యంలో తెలుగు భాష గొప్పతనాన్నినలుదిశలా చాటిచెప్పేలా,తెలుగు మహాసభలు విజయవంతం కావాలని కోరుతూ కారుణ్య,రోటరీ సంస్థల చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగును బ్రతికించుకుందాం అంటూ నినాదాలుచేశారు. ఈ సందర్భంగా రాజ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ బొంతు శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్న నేపధ్యలో రాష్ట్రమంతాతెలుగు భాషాభివృద్ధి,సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. భాషా వినియోగంపై విస్తృత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కారుణ్య చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధి కోసం కృషిచేస్తున్న సాహితివేత్తలు, రచయితలు, కవులు, భాషాభోదకులు, సాహిత్యాభిలాషులను ప్రభుత్వం ప్రోత్సహించా లన్నారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో తెలుగు భాషకు సముచిత స్థానం కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో తెలుగు భోదనకు, తెలుగు మాధ్యమానికి ప్రాముఖ్యత నివ్వాల న్నారు. తెలుగుమాధ్యమంలో చదివిన విద్యార్థులకు పోటీ పరిక్షా ల్లోనూ, ఉద్యోగాల్లోనూ సముచిత ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. మాతృభాషలో చదవటం, రాయటం, మాట్లాడటం ప్రతి విద్యాసంస్థ, ప్రతివిద్యార్థికి నేర్పేలా కృషి చేసినప్పుడే తెలుగు భాష సజీవంగా ఉంటుందని అన్నారు. పరభాషా వ్యామోహంలో పడి తల్లి భాషను మర్చిపోవటం ఉత్తమం కాదన్నారు. ప్రభుత్వం, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు రచయితలు, కవులు ,భాషాభిమానులు సమిష్టి కృషితో తెలుగు భాషను ముందుతరాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి సిహెచ్ జె ప్రవీణ్ కుమార్, రోటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కె రామకృష్ణ మల్టీ టెలెంటెడ్ గ్రూప్ అధ్యక్షులు కరుణకుమార్, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, రాంపా రాజమోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై షూటింగ్‌లో ఎక్సైజ్ శాఖ సీఐ పామోటి చిన్నమనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి ఫిలిమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో..స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో యువతపై మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై షార్ట్ ఫిలిం షూటింగ్ బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చిన్నమనాయుడు, విజయమోహన్ విహారి, కృష్ణ దాస్, వేణు, నవీన్, ప్రధాన పాత్రధారులుగా నటించారు. సందేశాత్మక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. కమల్ కుమార్, విన్సెంట్, నాయుడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గవర జాతీయులను బీసీ డి నుంచి బీసీ ఏ కు మార్పుచేయాలి

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : గవర జాతీయుల చిరకాల వాంఛ అయిన బీసీ డి నుంచి బీసీ ఏ కు మార్పు చేయాలని కోరుతున్నామని విజయనగరం శ్రీగౌరీ సేవాసంఘం అధ్యక్షులు ఎంకెబి శ్రీను తెలిపారు. బుధవారం స్థానిక సంతపేట, గవర వీధి వద్దనున్న శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘ నాయకులతో కలిసి ఎంకెబి శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కూడా రాష్ట్ర గవర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, మళ్ళ సురేంద్ర చైర్మన్‌గా 12 మంది డైరెక్టర్లను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు. గవర కార్పొరేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారి నేతృత్వంలో ఎన్నో ఏళ్లుగా గవర జాతీయులు కోరిక అయిన గవరలను బీసీ డి నుండి బీసీ కు మార్పు చేయించాలని జాతీయులు అందరూ కోరుకుంటున్నామని తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి మొల్లేటి చిన్నారావు నాయుడు, కోశాధికారి బొడ్డేటి సంతోష్‌కుమార్ లు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా నూతన సంవత్సర క్యాలెండరులను 12 పేజీలతో రెండు వైపులా ముద్రిస్తున్నామని తెలిపారు. మొదటి 12 పేజీల్లో గ్రహఫలాలతో పాటు 12 నెలల క్యాలెండరును ,రెండో వైపు 12 పేజీల్లోను గవర జాతికి ఉపయోగపడే వివరాలతో ముద్రించడం జరిగిందని తెలిపారు, ఈ క్యాలెండర్లతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను ఎన్సీఎస్ థియేటర్ ఎదురుగా శ్రీగౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో ప్రతీ రోజు పేదలకు గత నాలుగు సంవత్సరాలుగా, దాతల సహకారంతో నిత్యాన్న దానం చేస్తున్నామని తెలిపారు. అలాగే చనిపోయిన వారిని స్వర్గ ధామాలకు తరలించడానికి శ్రీగౌరీ అంతిమ రథం సేవలను ఉచితంగానే అందిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో నిత్యాన్నదానం చైర్మన్, సంఘ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, ఆదారి నగేష్, కనిశెట్టి సుధాకర్, కాళ్ళ పెద్ద, కొణతాల విశ్వనాథం, పొలమరశెట్టి గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం..

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి : డిపిఎం ఆనందరావు

విశాలాంధ్ర-వేపాడ: పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితమని అలాగే ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని డిపిఎం ఆనందరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చినదుంగాడ గిరిజన గ్రామంలో బుధవారం రైతు సాధికార సంస్థ(సభల్) ప్రాజెక్టుల ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్య, పోషకాహారంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం ఆనందరావు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయంలో శతశాతం ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఎస్ఎఫ్ఎఫ్ హెచ్ఎన్ నబిష, మాస్టర్ ట్రైనర్ సరోజినీ మహిళలకు శిక్షణ ఇచ్చారు.అలాగే కుటుంబంలో అందరికీ ఆహారం అందించేది మహిలలే గనుక వారికి పూర్తిగా పౌష్టికాహారం అందించినట్లయితే ఆ కుటుంబంలో పిల్లలు,పెద్దలు, గర్భిణీలో ఆరోగ్యవంతంగా ఉంటారని అటువంటి ఆహారాన్ని అందించాలంటే ముందుగా ఆ మహిళలకి పోషకాహారం పైన అవగాహన ఉండాలని అలాగే మనం రోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, పండ్లు, దుంప జాతి, తీగజాతి, కూరగాయలు, మొక్కలు వేసుకుంటే పౌష్టికాహారం అందుతుందన్నారు. అలాగే పెరటి తోటల ద్వారా ఇవి లభిస్తాయని ఆయనన్నారు. అనంతరం సబల్ ప్రాజెక్టులో చేస్తున్న కార్యక్రమాల గురించి క్లస్టర్ కోఆర్డినేటర్ వీరభద్రస్వామి మాట్లాడుతూ వ్యవసాయంలో కొంతవరకు సాంకేతికత జోడిస్తే మరిన్ని మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఎంఎంటిఎల్ వసంత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో అనేక మోడల్స్, కషాయాల గురించి మహిళా రైతులకు వివరించారు. సభల్ ప్రాజెక్టు సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సరోజిని, ఎం.టీ సన్యాసమ్మ, రాము, రామలక్ష్మి, కె ఎన్ మూర్తి, హెల్త్ అండ్ న్యూట్రిషన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సభ విజయవంతం కావాలి...

బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది

విశాలాంధ్ర-డెంకాడ: ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం లో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడానికి రాజప్పలోవ బ్రిడ్జి దిగ్గర డెంకాడ మండలం నుండి బయలుదేరుతున్న బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు ఎపిఎం శ్రీనివాసరావు తుమ్మి అప్పలరాజు దొర తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర మహిళా కో-ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అలమండలోని దుర్గమ్మ ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండలో బస్టాండ్‌లో ఉన్న శ్రీవిజయదుర్గా ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం పట్టపగలు చోరీ జరిగింది. ఇందుకు సంభందించి స్థానికులు కథనం మేరకు ఆలయంలోని సిసి కెమెరాలకు ముసుగువేసి మధ్యాహ్నం సమయంలో ఆలయంలోకి దొంగలు చొరబడి అమ్మవారి వెండి కిరీటంతోపాటు వెండి విగ్రహాలను తస్కరించారని తెలిపారు. ఈసంగతి గుర్తించిన స్థానికులు వెంటనే గ్రామ పెద్దలకు, ఆలయకమిటీకి తెలియజేసారు. ఈవిషయమై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ గ్రామస్థులనుంచి సేకరించిన విరాళాలతో తయారు చేసిన వెండి విగ్రహాలు చోరీకి గురవ్వడంతో అందరిలో ఆవేదన కలుగుతుందన్నారు. ఇది ఆలయం గురించి బాగా తెలిసిన వారే చేసివుంటారనే అనుమానం కలుగుతుందన్నారు. పోలీసులు ఈవిషయమై నిందితులను పట్టుకోవాలని కోరారు.

మారిక రెవెన్యూ సదస్సుకు 4 దరఖాస్తులు

తహసిల్దారు జే.రాములమ్మ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర గ్రామమైన మారిక గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 4 దరఖాస్తులు రైతుల నుండి అందాయని తహసిల్దార్ జె.రాములమ్మఅన్నారు. ఈ దరఖాస్తులు పట్టాదారు పాసు పుస్తకాలు,మంజూరు (ముటేషన్)పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్లైన్ కొరకు దరఖాస్తులువచ్చాయన్నారు. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం,జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కరకవలస సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ,అటవీ శాఖ అధికారి సూర్యనారాయణ,ఆర్ఐ.రామలక్ష్మి,మండల సర్వేయర్ గంగాధర్,సబ్ వీఆర్వోలు డెక్క ప్రసాదు, బాల భాస్కరరావు, శ్రీనివాస్, సత్యవతి, కరకవలస గ్రామ పెద్దల వై.సూర్యం, మారిక గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి తహశీల్దార్ ఎం శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖ ద్వారా రైతులు భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రెవెన్యూ సదస్సులో కార్యక్రమంలో రైతులు భూ సమస్యలను తెలియజేసి దరఖాస్తులు చేస్తే చర్యలు తీసుకుంటామని రైతు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎం శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలో భోజరాజపురం, బంకుర వలసలో తహశీల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, రీసర్వే ఉప తహశీల్దార్ శివుని నాయుడు, గ్రామ రెవిన్యూ అధికారి నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.